ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 09 మే, 2026 | పేజీలు : 06

## కలెక్టర్‌ను కలిసిన డిఆర్ఒ



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** జిల్లా నూతన డిఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన వసంత కుమారి శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్వో వసంత కుమారికి శుభాకాంక్షలు తెలిపారు జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు.ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించేదుకు కృషి చేయాలని సూచించారు.నూతనంగా జయశంకర్ జిల్లా బాధ్యతలు చేపట్టడం ఆనందరంగా ఉందని డిఆర్వో వసంత కుమారి పేర్కొన్నారుయ జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

# గోదాంల కొరత- కాంటాల జాప్యం

వర్షంతో విలవిలలాడుతున్న మొక్కజొన్న రైతులు

అకాల వర్షంతో తడిసిన మొక్కజొన్న

కన్నీటీ పర్యంతమైన రైతన్న

కొనుగోలు కేంద్రాల్లో అవస్థలు

అదనపు గోదాంలు ఏర్పాటు చేయాలని డిమాండ్



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గూడూరు గంగారం మండలంల్లో గురువారం అర్థరాత్రి కురిసిన అకాల వర్షం రైతులను తీవ్ర అందోళనకు గురిచేసింది. ముఖ్యంగా వివిధ మండలంలోని మొక్కజోన్న కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మకానికి తీసుకొచ్చిన వందలాది మొక్కజోన్న సంచులు వర్షానికి పూర్తిగా తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట అమ్ముకునే సమయానికి ప్రకృతి అకాల వర్షాల రూపంలో దెబ్బతీయడంతో రైతన్నలు మరింత అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్నామని కన్నీటీ పర్యంతమవుతున్నారు.కొత్తగూడ గంగారం గూడూరు మండలంల్లో కొత్తగూడ మండల కేంద్రంలో జిసిసి ద్వారా మండల కేంద్రాలోని గాంధీనగర్‌లో హాకా సెంటర్ ద్వార ఓటాయి గ్రామంలో కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేయడంతో భారీగా ధాన్యం ఒకేచోటకు చేరింది. అయితే కొనుగోలు ప్రక్రియ నత్తనడక పాగడంతో వందలాది బస్తాలు రోజుల తరబడి కల్లాల వద్దే పేరుకుపోయాయి. ఈ నేపథ్యంలో కురిసిన అకాల వర్షం రైతుల ఆశలపై నీళ్లు చల్లింది. రైతులు చెబుతున్న వివిద మండలంల్లో వివరాల ప్రకారం ఐకెపి ప్యాక్స్ ఒడిసిఎంఎస్‌లా ఆధ్వర్యంలో అదసపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికి సంబవధిత అధికారలు తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. క్లస్టర్ వారీగా లేదా పాత కొనుగోలు కేంద్రాల ఉన్నచొట కొనుగోలు కేంద్రాలు ఉర్పాటు చేసి ఉంటే రైతులు తమ పంటను సులభంగా విక్రయించుకోనే అవకాశం ఉండేదని రవాణా భారం కూడా తగ్గేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఈసీజన్‌కు ముందుగానే పంట విస్తీర్ణం దిగుబడులపై ప్రభుత్వానికి నివేదికలు సమర్పించినప్పటికి మార్క్‌ఫెడ్ అధికారులు సరైన ప్రణాళికతో ముందుకు వెళ్ల లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి గన్ని సంచులు గోదాంల కొరత తరలింపు వ్యవస్థలో నిర్లక్ష్యం కారణంగానే వందలిది బస్తాలు కొనుగోలు కేంద్రాల్లోనే నిల్వ ఉండిపోయాయని రైతులు మండిపడుతున్నారు. ఇంకా ఒక ఎకరానికి కేవలం 25 క్వింటాళ్ల మొక్కజోన్న మాత్రమే కొనుగోలు చేస్తామని సెంటర్ ఇన్‌చార్జీలు చెప్పడంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అదనంగా దిగుబడి వచ్చిన మొక్కజోన్నను ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పాడిందని రైతులు వాపోతున్నారు. ఒక వైపు సంబవధిత అధికారులు కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో విపలమవడం మరోవైపు అకాల వర్షాలు రైతులను అతలాకుతలం చేయడంతో రైతన్నలు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు తడసిన మొక్కజోన్నను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను అదుకోవాలని కాంటాలును వేగవంతం చేయాలని అదనపు గొదాంలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. పంట పండించే వరకు రైతు కష్టం ఎవరికీ కనిపించదు అమ్ముకునే సమయానికి ఇలా వర్షం పడితే రైతు జీవితం సూర్తిగా చీకటిలోకీ వెళ్లిపోతుంది అంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘూలు కోరుతున్నాయి

## చెరువుల సంరక్షణతో
## మత్స్య ఉత్పత్తి పెంపు సాధ్యం



**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న "రైతు వారం" ఐదవ రోజు సందర్భంగా చెరువులలో కలుపు మొక్కల నివారణ, చేపల వ్యాధుల నియంత్రణ, చేపల అధికోత్పత్తి సాధనపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు శుక్రవారం హనుమకొండలోని పద్మనగర్ పద్మశాలి భవన్‌లో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మత్స్య సంపద అభివృద్ధితో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. చెరువుల పరిశుభ్రత, నీటి నాణ్యత పరిరక్షణ, చేపల వ్యాధుల నివారణ చర్యలు సమర్థవంతంగా అమలు చేస్తే మత్స్య ఉత్పత్తి పెరిగి మత్స్యకారులకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా మత్స్యశాఖ అధికారి పి. శ్రీపతి మాట్లాడుతూ ఆధునిక మత్స్య సాగు పద్ధతులు, చెరువుల నిర్వహణ, చేపల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ ఈ అవగాహన సదస్సుకు సంబంధిత శాఖల అధికారులు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి మత్స్యకారులు హాజరయ్యారు.

## మక్క రైతు కన్నీరు..ప్రభుత్వానికి కనిపించదా?

వర్షంలో తడిసిన మక్కలు...రోడ్డెక్కిన రైతులు

పనికర గుట్ట వద్ద రైతుల ధర్నాతో స్తంభించిన నెక్కొండ

**ప్రజాపక్షం/నెక్కొండ:** ఒక వైపు రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమంటూ గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు..మరోవైపు ప్రకృతి విపత్తుతో రోడ్డున పడిన మక్క రైతుల దుస్థితిని మాత్రం పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. గురువారం రాత్రి కురిసిన ఈదురుగాలులు, వర్షాలతో నెక్కొండ ప్రాంత రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పోసిన మక్కలు పూర్తిగా తడిసి నష్టపోయినా, అధికారులు మాత్రం ఎక్కడా కనిపించకపోవడం రైతుల్లో ఆగ్రహాన్ని రగిలించింది. పిఏసిఎస్ నెక్కొండ, మార్కెట్ కమిటీ అధిపత్య పోరులో వందలాది క్వింటాళ్ల మక్క వర్షానికి తడవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. కొనుగోలు కేంద్రాలు తెరిచామని చెప్పడం తప్పా రైతుకు మేలు ఏమి చేయట్లేదు...మక్క కొనకుండా కాలయాపన చేస్తూ రైతును అప్పుల బారిన పడేస్తున్నారంటూ రైతులు మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో చివరకు రైతులు పనికర గుట్ట వద్ద నెక్కొండ..నర్సంపేట ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. దీనితో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభిచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతుల ఆవేదన రోడ్డు మీద కనిపిస్తుంటే..అధికారులు మాత్రం కార్యాలయాల్లో కూర్చొని ఫైళ్లకే పరిమితమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రైతులు ధర్నాకు మద్దతుగా నర్సంపేట మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతు పంట తడిసి నష్టపోతే కనీసం పరామర్శించేందుకు కూడా అధికారులు రాకపోవడం దారుణమని, రైతు చస్తేనే ప్రభుత్వానికి కనిపిస్తాడా? అని ప్రశ్నించారు. వెంటనే తడిసిన మక్కలను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు నష్టపరిహారం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. పంట చేతికొచ్చిన గిట్టుబాటు ధర లేదు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత అసలే కనపించట్లేదు...ప్రకృతి విపత్తు వచ్చిన ప్రభుత్వం ఆదుకోవడం లేదేదని, బతికేది ఎలా? అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయాన్ని పండగ చేస్తామన్న ప్రభుత్వ పెద్దలు..అప్పుడు వర్షంలో తడిచిన మక్కల దగ్గరకు వెళ్లి రైతుల బాధ చూడాలనే డిమాండ్ అన్ని వర్గాల నుండి వినిపిస్తోంది.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దామెర చంద్రయ్య కుమారుని వివాహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## పల్లా సుందర్ రాంరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని నిర్మాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి జన్మదిన సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన జన్మదిన వేడుకలలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై శాలువా కప్పి కేకును కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్, చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలున్నారు.

## పాదచారులు నడిచే పరిస్థితి లేక అవస్థలు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండల కేంద్రంలో సర్వీస్ రోడ్డుకిరువైపులా ఫుట్‌పాత్‌లు యథేచ్ఛగా ఆక్రమించి కొందరు వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తి పాదాచారులకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా శుక్రవారం రఘునాథపల్లి గ్రామ పంచాయితి పాలకవర్గం నిర్ణయం మేరకు వ్యాపారులకు గ్రామ పంచాయితి కార్యదర్శి బాలకిషన్ నోటీసులు జారీ చేశారు. కంచనపల్లి రోడ్డు వైపు సీడ్స్ కంపెనీ కొత్తగా ప్రారంభం కావడంతో అటువైపు భారీ వాహనాల రాకపోకలు కొనసాగిస్తున్న దృష్ట్యా బస్టాండ్ దగ్గర అండర్‌పాస్ వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని నోటీసులో పేర్కొన్నారు. వారం రోజులలో ఫుట్ పాత్‌లు ఆక్రమించిన వ్యాపారులు ఖాళీ చేయాలని లేని పక్షంలో గ్రామ పంచాయితి వాటిని తొలగించడం జరుగుతుందని అందులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా పంచాయితి సెక్రటరీ మీడియాతో మాట్లాడుతూ వ్యాపారులు విచక్షణతో ఆలోచించి గ్రామ పంచాయితి అభివృద్ధిలో భాగస్వాములై స్వచ్ఛందంగా ఫుట్ పాత్‌లు ఖాళీ చేసి సహకరించాలని ఆయన కోరారు. నూతనంగా ఎన్నికైన పంచాయితి పాలకవర్గం చిత్తశుద్ధితో ఈ పనిని పూర్తి చేసి ప్రజల మన్ననలు పొందాలని గ్రామస్థులు కొందరు కోరుతున్నారు. ఇందులో గ్రామ పంచాయితి సిబ్బంది మహ్మద్ అజ్మత్, నీలం వాసు, నాగేష్ పాల్గొన్నారు.

## విద్య, వైద్యం, తాగునీటి అంశాలపై సమగ్ర సమీక్ష



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** తెలంగాణ రాష్ట్ర రెండవ ఆర్థిక సంఘం ఆధ్వర్యంలో సెంట్రల్ తెలంగాణ ప్రాంతీయ వర్క్‌షాప్ శుక్రవారం హనుమకొండ ఐడీఓసీ కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌లో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కమిషన్ సభ్యులు సుధీర్ రెడ్డి, మెంబర్ సెక్రటరీ కాత్యాయిని, జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయ్ తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సమావేశంలో మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి, వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, ములుగు, జనగాం జిల్లాలకు చెందిన అధికారులతో విద్య, ఆరోగ్యం, తాగునీటి సరఫరా, వ్యవసాయం, గ్రామీణ, పట్టణాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే స్థానిక సంస్థలకు తగిన నిధులు, అధికారాలు, వనరులు కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్య, వైద్యం, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సెంట్రల్ తెలంగాణ పరిధిలోని జిల్లాలకు చెందిన అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచులు, మాజీ జెడ్పీ చైర్పర్సన్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## కెయులో ప్రొఫెసర్ వెంకట్ నారాయణకు సన్మానం



**ప్రజాపక్షం/కేయూక్యాంపస్:** కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత అధ్యాపకుల సంఘం కార్యవర్గ సభ్యులు ఆచార్య కె. వెంకటనారాయణ, తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత అధ్యాపకుల సంఘం బాధ్యులు ఆచార్య కె. వెంకటనారాయణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత అధ్యాపకుల తరపున ఆచార్య వెంకటనారాయణకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసి, ఆయన నూతన బాధ్యతల్లో విశేష విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుర్టా అధ్యక్షులు ఆచార్య ఎ. సదానందం మాట్లాడుతూ, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మారుతున్న ఉపాధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ స్థాయిలలో ఇంగ్లీష్ మాధ్యమ పాఠ్యపుస్తకాల ప్రచురణకు తెలంగాణ తెలుగు అకాడమీ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆచార్య వెంకటనారాయణను కోరారు. ఆచార్య వెంకటనారాయణ నాయకత్వంలో తెలంగాణ తెలుగు అకాడమీ మరిన్ని విద్యా, సాహిత్య రంగాలలో విశిష్ట కృషి చేసి అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకాన్ని కుర్టా కార్యవర్గ సభ్యులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఆచార్య వి. రవీందర్, ఆచార్య సి హెచ్.సమ్మయ్య, ఆచార్య ఈ.రామిరెడ్డి, ఆచార్య జి.వీరన్న, ఆచార్య కే. సుధాకర్, ఆచార్య ఎం. సారంగపాణి తదితరాలు ఉన్నారు

## బిల్ల మహేందర్ కు తెలంగాణ సారస్వత పురస్కారం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్రస్థాయిలో ఏటా నిర్వహిస్తున్న ఉత్తమ తెలుగు సాహిత్య గ్రంథాల పోటీ ఫలితాలలో 2026 సంవత్సరానికి వచన కవితా ప్రక్రియలో జిల్లాకు చెందిన కవి, ఉపాధ్యాయుడు బిల్ల మహేందర్ రచించిన నేను మరణిస్తూనే ఉన్నాను కవితా సంపుటి పురస్కారానికి ఎంపికయ్యింది. ఈ నెల 14న హైదరాబాద్ లోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో పురస్కార ప్రదానోత్సవం జరుగుతుందని పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జుర్రు చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పురస్కారంలో భాగంగా రూ.20 వేల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సత్కరిస్తామని తెలియజేశారు. కవి, ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్తగా విశేష కృషిని అందిస్తున్న మహేందర్ ఇప్పటివరకు మలిదశ తెలంగాణ ఉద్యమంతో పాటు వివిధ సామాజిక అంశాలపై ఆరు కవితా సంపుటాలను రచించచడమే కాకుండా సమకాలీన అంశాలపై తన సంపాదకత్వంలో నాలుగు పుస్తకాలను అచ్చువేసి తెలుగు సాహిత్యానికి అందించాడు. ఈ సందర్భంగా మహేందర్ ను కవులు గిరిజామనోహార్ బాబు, డా.బన్న అయిలయ్య, నాగిళ్ళ రామశాస్త్రీ, పొట్లపల్లి శ్రీనివాసరావు, విఆర్ విద్యార్థి, డాక్టర్ వెన్నవరం ఈదారెడ్డి, గురిజాల తిరుపతి రెడ్డి, రమాదేవి, తండా హరీష్, మేకిరి దామోదర్, కార్తీక రాజు, సోమయ్య, అభినందించారు.

## రేణుక ఎల్లమ్మ, కంఠ మహేశ్వర స్వామి విగ్రహాల ఊరేగింపు



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు గ్రామంలో గౌడ సంఘం వారి ఆహ్వానం మేరకు శ్రీ రేణుక ఎల్లమ్మ మరియు శ్రీ కంఠ మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటి రోజైన నేడు నిర్వహించిన విగ్రహాల ఊరేగింపులో హనుమకొండ డిసిసి అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రేవూరి జలందర్ రెడ్డి, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.అనంతరం దామెర మండలం లోని ల్యాదేళ్ళ గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా నిర్వహించిన విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ జెల్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ జీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు శనిగరం సుధాకర్, ప్రస్తుత, మాజీ మండల అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను కమలాపూర్ మండలంలోని బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు ప్రజల సమక్షంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్థానిక ప్రాథమిక ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిసి బిడ్డ తెలంగాణ రాష్ట్రసాధనలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంపిలను పార్లమెంట్ సాక్షిగా ఎదుర్కొని పార్లమెంట్ లోనే దాడి చేసిన ధైర్యంగా ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక త్యాగాలు చేసి పెప్పర్ స్ప్రే దాడికి గురైనప్పటికి రాష్ట్ర సాధన లక్ష్యంగా ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమార్ స్వామి, జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్, భీంపెల్లి సర్పంచ్ వాసాల శ్రీనివాస్, ఉప్పల్ సర్పంచ్ నాగరాజు, కమలాపూర్ ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, గోపాల్ పూర్ సర్పంచ్ అశోక్, మాజీ ఎంపిటిసి రాంచందర్, అంకుష్, శనిగరం ఉప సర్పంచ్ భరత్, మార్క అరవింద్, బండి కుమారస్వామి, యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చేరాల రోహిత్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమలాపూర్ ఉపాధ్యక్షుడు రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపి దంపతులు

**ప్రజాపక్షం/కాజీపేట :** కాజీపేట మండలం, కడిపికొండ, నిమ్రగార్డెన్స్ లో జరిగిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇల్లందుల విజయ్ సౌజన్య ల వివాహానికి హాజరైన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య డాక్టర్ నజీర్ దంపతులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/నడికూడ:** నడికూడ మండల పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నడికూడ మండల తహసిల్దార్ రాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చేరుకున్న తహసిల్దార్ ను గ్రామ సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు కలిసి తమ సమస్యలను వివరించారు.గ్రామంలో అధిక సంఖ్యలో రైతులు మొక్కజొన్న సాగు చేస్తున్నారని, పంట అమ్మకాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గ్రామంలోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.కొనుగోలు కేంద్రం లేకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల వినతిపై స్పందించిన తహసిల్దార్ రాణి,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.దీంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మందోటి రాజు,పాలకవర్గం,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాల్ రెడ్డికి సన్మానం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డిని, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లింగాల రాజేందర్ రెడ్డిని ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపురం గ్రామ సర్పంచ్ నూకల కల్పన రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నూకల నవ్య నరసింహారెడ్డి, నూకల జనార్థన్ రెడ్డి, ఏసిరెడ్డి శేఖర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రొంపల్లి కనకరెడ్డి, శివరాత్రి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ అమ్మవారి ప్రతిష్టాపన పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా సీడీఎఫ్, మున్సిపల్ నిధులు రూ.4.99 లక్షలతో నిర్మిస్తున్న కట్టమైసమ్మ అమ్మవారి దేవాలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కరెంటు స్తంభాలు, విద్యుత్ దీపాల ప్రారంభోత్సవ కార్యక్రమం, కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అనుగుణంగా దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం ద్వారా ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.కట్టమైసమ్మ అమ్మవారి ఆలయం పరిసరాల్లో విద్యుత్ దీపాలు, కరెంటు స్తంభాల ఏర్పాటు వల్ల భక్తులకు రాత్రి వేళల్లో సౌకర్యవంతంగా దర్శనం చేసుకునే అవకాశం కలుగుతుందని . ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి వర్గానికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల సహకారంతో వర్ధన్నపేటను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణిరాజేందర్, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, నునావత్ కమ్లీకీమా నాయక్, మలోత్ దేవేందర్, తిరుపెల్లి వాణికుమారస్వామి, ఇల్లంద మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట ఫ్యాక్సన్ చైర్మన్ రాజేష్ ఖన్నా, కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న, ఈగ దామోదర్, బాబులాల్, రామకృష్ణ, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యపురంలో సమగ్ర పశుసంవర్ధక శిబిరం

**ప్రజాపక్షం/గూడూరు:**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం భూపతిపేట పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో అయోధ్యపురం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సమగ్ర పశుసంవర్ధక చికిత్సా రైతు అవగాహన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన ఈకార్యక్రమానికి రైతులు పశుపోషకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భూపతిపేట పశువైద్యాధికారి డాక్టర్ ఎం రాము ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో పశువులకు ఉచిత వైద్య సేవలు అందించారు.గర్భకోశ సంబందిత వ్యాధులతో బాధపడుతున్న 21 పశువులకు సాధారణ వైద్య సేవలు చేశారు. అలాగే 3 పశువులకు కృత్రిమ గర్భధారణ నిర్వహించగా 8 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు చేపట్టారు.30 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. ఈసందర్బంగా రైతులకు పశుగ్రాసం కొరత నివారణ కోసం హైబ్రిడ్ ఫోడర్ జోన్న విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేశారు.మొత్తం 100 కిలొాల విత్తనాలను 14 మంది రైతులకు అందజేశారు. దూడల ర్యాలీ నిర్వహించి పశుసంవర్ధకపై గ్రామస్థులతో అవగాహన కల్పించారు.రైతు అవగాహన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఏఓ బి సరిత మాట్లాడుతూ ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివృద్ధి అందిస్తున్న రైతులు సద్వియోగం చేసుకొవాలని సూచించారు. వేసవికాలంలో పశువుల సంరక్షణ పోషకాహారం దూడల పెంపకం గాలికుంట రేబిస్ వ్యాధుల నివారణపై రాము రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి ఇరిగేషన్ డీఈఈ ఏఈఈలు శ్రీదేవి అనిల్ ఏడిఏ శ్రీనువాస్‌రావు తదితరులు పాల్గోన్నారు.

## డిమాండ్ ఉన్న పంటలపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలి




**ప్రజాపక్షం/గూడూరు:** డిమాండ్ ఉన్న పంటలపై రైతులు రక్షక శ్రద్ధ పెట్టి పండించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు కొత్తగూడ కురవి తదితర మండలాలకు చెందిన రైతులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులతో స్ప్రేపంపులను పంపిణి చేశారు.గూడూరు మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ప్రత్యేక అతిథిగా పాల్గోన్నారు. అధికంగా యూరియా వాడకం వల్ల భూసారం దుబ్బతింటుందని రైతులు నానో యూరియా వినియోగంపై అవగాహన పెంపోందించుకోవాలని సూచించారు. బ్యాంక్‌కింగ్ రంగం సామాజిక బాధ్యతలో భాగంగా రైతులకు అండగా నిలవాలని ఆ దిశగా యూనియన్ బ్యాంక్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.

**జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్**

దేశానికి వెన్ను ముక రైతు అని రైతు పండించకపోతే మనం జీవించలేమని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు.ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆర్థికాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలని కోరారు రైతులకుభరోసా నిలవడం కోసం కృషి చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎస్ఆర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మహబూబాబద్ జిల్లా రైతులకు ఎప్పుడు ఏది కావాలంటే సమాచారం ఇస్తే వివిధ సంస్థల ద్వారా రైతులకు సంబంధించిన పనిముట్లు అందజేస్తామని సమావేశంలో ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో జోనల్ హెడ్ ఆఫిసర్ రవింద్రబాబు డిజీఎం కమలాకర్ వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి సరిత ఆర్డిఓ కృష్ణవేణి గూడూరు సర్పంచ్ సునీత కోమ్మాలునాయక్ తహశిల్థార్ నాగభవాని ఎంపిడిఓ సత్యనారాయణ యాదగిరి ఏడిఏ శ్రీనువాస్‌రావు మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ తదితరులు పాల్గోన్నారు

## రైతుల పక్షానే ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్‌ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవితో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. మార్కెట్‌లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు, ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేస్తూ రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. రైతుల కష్టానికి తగిన గౌరవం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, నీడ, టార్పాలిన్లు, బస్తాలు, తూకం యంత్రాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని, రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.రైతులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం ప్రతి అడుగులోనూ వారికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే నాగరాజు భరోసా ఇచ్చారు. రైతుల సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంద మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, సర్పంచులు చిటూరి రాజు, లక్ష్మీ నారాయణ, వ్యవసాయ శాఖ అధికారులు సురేఖ, జడ్పీసీఈవో రామిరెడ్డి, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళ టైలర్లకు ఎలాంటి నిబంధనలు లేకుండా రుణాలు అందించాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** బిసి సంక్షేమ శాఖ ద్వారా బిసి, ముస్లిం నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి పథకం ద్వారా వందశాతం సబ్సిడితో ఆటోమేటిక్ కుట్టు మి షన్లు అ ందిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, ఓ సిలలోని పేద మహిళా టైలర్లందరికీ ఆటోమేటిక్ కుట్టు మి షన్లు అందించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకి ంది కుమారస్వామి అన్నారు. నర్సంపేటలో జరిగిన కుట్టుమిషన్ మహిళా వృత్తిదారుల సమావేశానికి ఇల్లందుల సా ంబయ్య అధ్యక్షత వహించగా బికెఎం జిల్లా ప్రధానకార్యద ర్శి అక్కపెల్లి రమేష్, ఏఐటియూసి మార్కెట్ హమాలీ యూ నియన్ జిల్లా అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ లతో కలిసి కు మారస్వామి మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణలో సర్టిఫికెట్ పొందిన వారు, వితంతువులు, నిరుపేదలకు నియోజకవర్గానికి పూర్తి సబ్సిడీతో వేయి ఆటోమెటిక్ కుట్టు మిషన్లు అందించనున్నట్టు ఎప్రిల్ 27 న ప్రభుత్వం నిర్ణయించిన ట్టు, అందుకోసం త్వరలో అధికారికంగా మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు కోరనున్నట్లు పత్రికల ద్వారా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ పథకాన్ని అందరమూ ఆహ్వానిస్తున్నమనీ, అదే క్రమంలో నియోజకవర్గానికి వేయి మంది బిసిలకు మాత్రమే కాకుండా ఎస్సి, ఎస్టి, ఓసిలలోని నిరుపేద మహిళా కుట్టు మిషన్ వృత్తి దారులందరికీ సంఖ్యతో సంబంధం లేకుండా ఈ పథకాన్ని వర్తింపచేయాలన్నారు. సర్టిఫికెట్ లు ఉన్నా లేకున్నా, స్టిచ్చింగ్ చేస్తున్న మహిళలందరికీ ఈ పథకం వర్తింపచేయాలన్నారు. మహిళా టైలర్లందరికీ క్లాత్ ,స్టిచ్చింగ్ మెటేరియల్ కోసం ప్రభుత్వమే ష్యూరిటిగా బ్యాంకుల ద్వారా లక్షరూపాయల వరకు సబ్సిడి రుణాలు అందించి మహిళా టైలర్ వృత్తిని బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలో గుంటోజు పూజ, ముత్యాల లక్ష్మి. గుంటోజు మౌనిక, గుంటోజు పద్మావతి, లత, శ్రావ్య, అక్షిత, ఉమా, సౌమ్య, మమత, భవాని, తోకల హైమ తదితరులు పాల్గొన్నారు

## రైతులను ఆగం చేయవద్దు

### తడిసిన ధాన్యంను కొనుగోలు చేయాల్సిందే




**ప్రజాపక్షం/కొత్తగూడ/గూడూరు:** మొక్కజోన్న వరి రైతులను ఆగం చేయకుండా పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్ డియాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని మొక్కజోన్న కొనుగోలు కేంద్రం వద్ద మొక్కజోన్న పూర్తి స్థాయిలో రైతులకు ఇబ్బందులకు గురి చేయకేండా కొనుగోలు చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు.తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన రైతులకు సకాలంలో డబ్బులు జమా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన లో రైతులు అరిగోస పడుతుంటే కనపడతాలేదా అని అన్నారు. ఇప్పటికే నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా మండల నాయకలు ఈసం సమయ్య నెహ్రూనాయక్ కాసర్ల సాంబయ్య తక్కలపల్లి దేవేందర్‌రావు భూపతి తిరుపతి బానోత్ వీనర్స కిషన్ గట్టయ్య తదితరులు పాల్గోన్నారు.

## చిల్లగండి తండాకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బొద్దుగొండ గ్రామపంచాయతీ పరిధిలోని చిల్లగండి తండాలో తాగునీటీ సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో గ్రామ ప్రజల విజ్ఞప్తికి స్పందించిన గ్రామ సర్పంచ్ బండి కృష్ణ ఆధ్వర్యంలో ఆర్‌డబ్ల్యూఎస్ నిధులతో కొత్త పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు.సుమారు రూ 3లక్షల వ్యయంతో దాదాపు 1000 మీటర్ల దూరం వరకు పైప్‌లైన్ ఏర్పాటు చేసి తండాకు స్వచ్ఛమైన తాగునీరు అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈసందర్బంగా సర్పంచ్ బండి కృష్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని తాగునీటి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారదిశగా పనులు కొనసాగుతున్నాయని అన్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు నీటీ సరఫరా అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కోన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈసం అపర్ణ వార్డు సభ్యులు గజ్జి మహేష్ గుగులోత్ రోజా వెంకన్న నవీన్ ఉపేంద్ర తండా పెద్దలు రాములు వెంకటి వినయ్ రామ్ కుమార్ తదితరులు పాల్గోన్నారు

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/ములుగు:**ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తన ఛాంబర్‌లో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ అంశాలపై జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ఈ నెల 13 నుండి 21, ప్రాక్టికల్ పరీక్షలు 22 నుండి 25 వరకు జరగనున్నాయని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహిచాలని, పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసామని, పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, బందోబస్తు, ఆర్‌టిసి బస్సు సౌకర్యం, పోస్టల్ సేవలు తదితర అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ జనరల్ విభాగంలో 1050 మంది, ఒకేషనల్ విభాగంలో 39 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 227 మంది, ఒకేషనల్ విభాగంలో 19 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ నాయిని వీరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పశు సంపదను పెంపొందించుకోవాలి

## వర్థన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/రాయపరి :** మనవాలి మనుగడకు పశువులే మూలాధారమని ప్రతి ఒక్కరు పశుసంపదను పెంపొందిచుకోవాలని వర్థన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామంలో ప్రజా పాలన ప్రతి ప్రణాళికలో భాగంగా పశు సంవర్ధక ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ, దూడల ప్రదర్శనపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల పెంపకం వలన రైతులకు అదనపు ఆదాయం చేకూరుతుందని అన్నారు. రైతులు పశువులలో వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఉచిత గర్భకోశ వ్యాధులు నివారణ టీకాలు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి, పశు వైద్యాధికారులు డాక్టర్ శృతి, డాక్టర్ సుధారాణి, వెంకటయ్య, గణేష్, గోపాలమిత్రులు రమేష్, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరుపాటి పరామర్శ

**ప్రజాపక్షం/రాయపర్తి :** మండల కేంద్రానికి చెందిన చందు పర్వతాలు భార్య చందు రమ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న పర్వతాలు బాల్య మిత్రుడు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం, ఆయిల్ క్యాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, లేతకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బందెల బాలరాజు, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపిటిసి ఐత రామ్‌చందర్, చందు రామ్, ఎండి అక్బర్, ఎండి యూసఫ్, పోగులకొండ వేణు, కుంట రాంబాబు, పాము మనోహర్, శివకుమార్, గారే విష్ణు, ఎండి యాకూబ్, పీరని రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖుల ఆశీస్సులతో ఘనంగా వివాహా వేడుక

**ప్రజాపక్షం/నెక్కొండ :** హనుమకొండలోని నాని గార్డెన్స్‌లో నిర్వహి ంచిన వివాహా వేడుకల్లో నెక్కొండకు చెందిన రోహిణి హాస్పటల్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ గంటా రమణారెడ్డి నళినిరెడ్డి దంపతుల కుమార్తె నీతారెడ్డి వివాహం ప్రణయ్ కుమార్ రెడ్డితో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి హాజరైన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అ శోక్, మండల అధ్యక్షుడు లావుడ్యా తిరుమల్, జిల్లా కార్యదర్శి కు సుమ చెన్నకేశవులు, చల్లా శ్రీపాల్ రెడ్డి, ఆవుల శ్రీనివాస్, పట్టణ కా ంగ్రెస్ అధ్యక్షుడు ఇదునూరి సాయికృష్ణ, బండి శివకుమార్, కేవి సుబ్బారెడ్డి, రాచకొండ రఘునాథ్, మహిపాల్ రెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు,పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# జనగణన...2027 విజయవంతానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## జిడబ్ల్యూఎంసి ఆధ్వర్యంలో ఘనంగా జనగణన అవగాహన ర్యాలీ



**ప్రజాపక్షం/ఖిలావరంగల్ :** జనగణన....2027లో భాగం గా నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్(జిడబ్ల్యూఎంసి) ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్థన్నపేట ఎంఎల్‌ఏ కెఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. వర్థన్నపేట ఎంఎల్‌ఏ కెఆర్ నాగరాజు మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన ఒక కీలక సాధనమని అన్నారు. ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి వివరాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వనరుల పంపిణీ, మౌళిక సదుపాయాల అభివృద్ధి, విద్య, వై ద్యం, ఉపాధి వంటి రంగాల్లో సమగ్ర ప్రణాళికలు రూపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జనగణనలో ప్రజలు సరైన సమాచారం అందించడం ద్వారా ప్రభుత్వానికి వాస్తవ పరిస్థితులు తెలిసి, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాం తాల అభివృద్ధికి జనగణన డేటా కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. దేశ భవిష్యత్తును నిర్మించే ప్రక్రియలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, 2027 జనగణన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పూర్తి సహకారం అందించాలని ఎంఎల్‌ఏ నాగరాజు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం జనగణనలో తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఖచ్చితమైన స మాచారం దేశ ప్రగతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన దేశాభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియన అని పేర్కొన్నారు. ప్రఈ కార్యక్రమంలో జిడబ్ల్యూఎంసి అదనపు కమిషనర్ చంద్రశేఖర్, కార్పొరేషన్ విభాగాల అధికారులు, సిబ్బంది, మెప్మా సభ్యులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూల్చివేసిన పురాతన శివాలయాన్ని వెంటనే పునర్ నిర్మించాలి

## బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి




**ప్రజాపక్షం/నర్సంపేట :** కూల్చివేసిన పురాతన శివాలయాన్ని వెంటనే పునర్ నిర్మించాలని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. నర్సంపేట డివిజన్‌లోని ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామంలోని మట్టి కోటలో కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయాన్ని అక్రమంగా కూల్చివేసిన నేపథ్యంలో శుక్రవారం ఆప్రాంతంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్మాగ్రహ దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాలయం కేవలం ఇటుకలు, రాళ్ల కట్టడం కాదు. ఇది మన సంస్కృతి, భక్తి, విశ్వాసాలకు ప్రతీక అన్నారు. 700 ఏళ్ల చరిత్ర కలిగిన మట్టి కోట శివాలయాన్ని కూల్చివేయడం హిందూ సమాజ మనోభావాలపై జరిగిన దాడి అని, దీనికి ప్రభుత్వం వెంటనే స్పందించి, కూల్చిన స్థలంలోనే నిధులు విడుదల చేసి ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజల చిరకాల కోరికను గౌరవించి పనులు ప్రారంభించే వరకు నా ధర్మాగ్రహ దీక్ష శాంతియుతంగా కొనసాగుతుందన్నారు. అనంతరం దీక్షా స్థలంలో వేద పండితులతో ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. పండితులు వేద మంత్రాలతో, గంగాజలంతో ఆలయ ప్రాంగణాన్ని శుద్ధి చేసి, శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హర హర మహాదేవ, జై శ్రీరామ్ నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. స్థానిక భక్తులు, శివభక్త సంఘాలు, హిందూ ఐక్య వేదిక, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డికి సంఘీభావం తెలిపారు. కూల్చివేసిన కాంట్రాక్టర్, జెసిబి డ్రైవర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి, ఆలయ నిర్మాణంపై ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ వచ్చేవరకు మా పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూలూరి మనీష్ గౌడ్, రాధారపు అశోక్, గూడూరు సందీప్, తనుగుల అంబేద్కర్, తడుక వినయ్ గౌడ్, నాయిని అశోక్, దుంక దువ్వ రంజిత్, గంగిడి మహేందర్ రెడ్డి, శీలం సత్యనారాయణ, కుంభం కోమల్ రెడ్డి, వసంతకుమారి, మార్త సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలి

## బిసి హక్కుల నాయకుల డిమాండ్




**ప్రజాపక్షం/నల్లబెల్లి :** బిసి కులాల జనాభా తీస్తామని పార్లమెంట్ సాక్షిగా రాజ్‌నాథ్‌సింగ్, మోదీ ప్రభుత్వం 2026 లో చేపట్టే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపడుతామని చెప్పి మళ్లీ జనాభా లెక్కలు మాత్రమే చేపడుతామని ఫార్మల తయారు చేశారని వరంగల్ జిల్లా నల్లబెల్లి బిసి హక్కల సాధన సమితి మండల కార్యదర్శి చీకటి ప్రకాష్ ఆవేధన వ్యక్తం చేశారు . శుక్రవారం మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మండల బిసి హక్కుల సాధన సమితి మండల కార్యదర్శి చీకటి ప్రకాష్ మాట్లాడుతూ రిజర్వేషన్లు అడుగని అగ్రవర్ణలకు ఎటువంటి లెక్కలు తీయకుండనే 2019లోనే 103 రాజ్యాంగ సవరణ చేసి పది శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ మోడి ప్రభుత్వం కల్పించిందన్నారు . దేశంలో మెజార్టిగా ఉన్న హిందు బిసి కులగణ చేసి ఉధ్యోగ ,విధ్యా అవకాశాలు అందించాలని కోరారు. బిసి కులగణనకు బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైకరికి హైదరాబాద్ గన్‌పార్కులో జరిగే అఖిల పక్ష ధర్నాను జయప్రదం చేయ్యాలని కోరారు . ఈ కార్యక్రమంలో కాడియాల క్రాంతికుమార్ ,కొనుకటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మక్కలు కొనడంలో ప్రభుత్వం విఫలం

**ప్రజాపక్షం/రాయపరి :** ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన మొక్కజొన్నలు కొనడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మక్కల రైతులకు మద్దతుగా మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ ఎదురుగా వరంగల్...ఖమ్మం జాతీయ రహదారిపై రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతుని అన్నారు. రైతులు పండించిన పంటను కొనలేని దౌర్భగ్య స్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. మార్క్‌ఫెడ్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వారం రోజుల్లో మక్కలు అన్ని కొనకపోతే భారీయెత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి, రంగు కుమార్ గౌడ్, పూస మధు, లేతకుల రంగారెడ్డి, గారే నరసయ్య, గజవెల్లి ప్రసాద్, అయిత రామచందర్, కర్ర రవీందర్ రెడ్డి, పుల్ల ఎల్లా గౌడ్, పోగుల కొండ వేణు, చందు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# 10న జరిగే పిఎం సభను జయప్రదం చేయాలి

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ

**ప్రజాపక్షం/వరంగల్:** ఈ నెల 10 తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. శుక్రవారం వరంగల్ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అధ్యక్షతన విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి తెలంగాణ గడ్డపై కాలుపెట్టబోతున్న పీఎం మోదీకి అద్భుతంగా ఘనస్వాగతం పలకడానికి ప్రజలు తండోపతండాలుగా తరలి రావడానికి ఉవ్విళ్లూతున్నారన్నారు. దేశ సమగ్రతకు శక్తివంచన లేకుండా శ్రమిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించడానికి పార్టీలకు అతీతంగా, కులమతభేదాలకు ఆస్కారం లేకుండా జనం రాబోతున్నారన్నారు. ఇప్పటికే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపి పక్షాన నిలిచిన విధానం సంతోషంగా ఉందని, రాబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బిజెపి కే పట్టం దక్కడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేష్, రాష్ట్ర నాయకులు మార్టిన్ లూథర్, మురళీకృష్ణ, రాజు, సతీశ్ షా , సముద్రాల పరమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, గడల కుమార్, కార్యదర్శిలు కపిల్, వెంకట్రావు, రఘునాథ్ రెడ్డి, కాశిబుగ్గ అధ్యక్షులు అపురూప రజనీష్ తదితరులు పాల్గొన్నారు

# అధికారులా అధికార పార్టీ నాయకుల్లా..!

**ప్రజాపక్షం/చెన్నారావుపేట :** రైతులు పండించిన మొక్కజొన్నలతో రైతులు కన్నీరు కారుస్తున్న అధికారులు మాత్రం అధికార పార్టీ నాయకుల్లా ప్రవర్తిస్తున్నారని వారి పనితీరుపై నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో జోజిపేట మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అధికారులు సీజన్ లో ఎంతమంది రైతులు మొక్కజొన్నలు వేశారని లెక్క లేకుండ సంబంధించిన అధికారులు నిద్రమత్తులో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందు చూపుతో అధికారులు, పాలకులు ఉంటే మొక్కజొన్న రైతులకు ఇంత ఇబ్బందులు పడెవారుకదన్నారు. పాలకులు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయంతో పని చేస్తే నేడు రైతులు పండించిన పంటలకు నష్టం జరగదని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో ప్రజలకు ఒకవైపు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ, పండించిన పంటలను సరిగ్గా కొనుగోలు చేయక రేవంత్ రెడ్డి పాలన ఆరిగోస రైతులకు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గోస పెడితే ప్రభుత్వమే కూలిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్, సహకార సంఘం అధ్యక్షులు మురారి రవి, వంశీ, సీఈఓ చిట్టె రవి, మాజీ సర్పంచ్ అనుముల కుమార్ స్వామి, వార్డు సభ్యుడు మూడు రమేష్ నాయక్ లతోపాటు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# మత్స్యకారులకు అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/జనగామ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం స్టేషన్‌ఘనపూర్, జనగామ, పాలకుర్తి నియోజకవర్గపరిధిలోని రైతు వేదికల వద్ద మత్స్యకారులను అవగాహన కార్యక్రమం నిర్వయించారు. ఈ సందర్భంగా మత్స్య ఉత్పత్తి పెంపు చెరువుల సమర్ధ నిర్వాహణ, చేపల వ్యాధుల నివారణ, కలుపు నియంత్రణ చర్యలు, ఆధునిక చేపల పెంపకం విధానాలపై మత్స్యకారులకు అధికారులు వివరించారు. అలాగే ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు, చేప పిల్లల వితరణ, నీటి వనరుల సమర్ధ వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు, మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం ద్వితీయ వార్షికోత్సవంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు.గ్రామస్తులందరినీ చల్లగా చూడాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ పెద్దమ్మ తల్లిని కోరుకున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, రామయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అమర సేనారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని నాగరాజు, ఉపసర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** మండల పరిధిలోని మూసాపేట గ్రామంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని డాక్టర్ నాగార్జున పాటిల్ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పశువుల గర్భకోశ వ్యాధులు సంతానోత్పత్తి వేసవిలో పశువుల సంరక్షణ పశువులకు సంబంధించిన అంశాల పట్ల రైతులు అవగాహన కలిగిఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, లైవ్ స్టాక్ అసిస్టెంట్ ధర్మ, వెటర్నరీ అసిస్టెంట్ మోయిజ్, రైతులు తదితరు

## కులాల పేరుతో వివక్ష చూపకుడదు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** కులాల పేరుతో వివక్ష చూపకూడదని గజ్వేల్ ఏసిపి నర్సింలు అన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్‌ను సందర్శించారు. మూడు రోజుల క్రితం గ్రామంలోని ఓ సమాజిక వర్గం ధళితుల ఆలయ ప్రవేశాన్ని అడ్డుకున్న సందర్భంగా కొంత మందిపై ఎస్సీ అట్రాసిటి కేసు నమోదైనందున ఆ సంఘటనపై సమగ్ర విచారణ కోసం గ్రామంలో పర్యాటించి కేసు పూర్వపరాలను సేకరించారు. గ్రామాలలో సామాజికంగా అవమానించడం, వివక్షకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రొడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** కారు ఆటోను ఢీ కొట్టిన సంఘటనలో ఓ హనుమాన్ మాల భక్తుడు మృతి చెందగా మరో ఐదుగురికి తీవ్ర గాయాలైన సంఘటన జగదేవ్‌పూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామం వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా విద్యానగర్‌కు చెందిన కడారి శివకుమార్ (19)తన స్నేహితులతో కలిసి మాల ధరించి స్వర్ణగిరి ఆలయానికి వెళ్లెందుకు గురువారం రాత్రి ఆటోలో బయలు దేరారు. శుక్రవారం జగదేవ్‌పూర్ మండలంలోని చాట్లపల్లి గ్రామం వద్ద అతీ వేగంతో వస్తున్న కారు ఆటోను బలంగా ఢీ కొట్టడంతో శివకుమార్ సంఘటన స్థలంలోనే మృతి చెందగా, ఆటో డ్రైవర్‌తో పాటు మరో నాలుగురు తీవ్రగాయాలకు గురయ్యారు. ఎస్ఐ కేసు నమోదు చేసుకోని విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రక్త దానం చేసి తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోండి

### మిత్ర బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో 2కె రన్
### మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** రక్తదాతలు రక్త దానం చేసి తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోవాడానికి ముందుకు రావాలని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు,మిత్ర బ్లడ్ బ్యాంక్ నిర్వాహకుడు వేణుగోపాలచారి పిలుపునిచ్చారు. శుక్రవారం అర్హులైన రక్త దాతలు రక్త దానం చేయాలని మిత్రబ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని పాత బస్టాండ్ నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధి జన్యు పరమైన వ్యాధిగా వస్తూ ఉంటుంది దీనికి అనేక రకాల కారణాలు ఉంటాయన్నారు. ప్రధానంగా మేనరికం పెళ్లిళ్లు జన్యుపరమైన సమస్యలు ఉన్నవారితో పెళ్లిళ్లు తగ్గించేలా చూస్తే ఇటువంటి సమస్యలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి వ్యాధి సోకిన వారికి జీవితాంతం బ్లడ్ ఎక్కిస్తూనే ఉండాలని ప్రతి 20 రోజులకు ఒకసారి బ్లడ్ ఎక్కిస్తేనే వారు బతికే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి రక్తదాతలు రక్తాదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు సా యిరాం, భాస్కర్, గణేష్, భీమేష్, రమేష్, నాగస్పంద న, శ్రీపతి, విష్ణువర్ధన్, రన్నర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు రా జు,హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ఇమ్రాన్, నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

# ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు మానుకోవాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట:** ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు మానుకోవాలని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ అన్నారు. నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల కిందట ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో పురాతనమైన శిథిలావస్థకు వచ్చిన ఆలయం కూల్చి వేసినట్టుగా పత్రికల్లో వచ్చిన వార్తకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద స్పందించి వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. అక్కడ ఇంటిగ్రేటెడ్ స్కూల్ కడుతున్న నేపథ్యంలో కాంట్రాక్టర్ చెట్లను, భూమిని చదను చేస్తున్న క్రమంలో పొదల మధ్యలో చాలా మేరకు కూలిపోయి శిథిలావస్థలో శివాలయం ఉండగా ఆ కాంట్రాక్టర్ జెసిబి సహాయంతో ఆలయానికి అనుకుని ఉన్న చెట్లను తొలగించే సమయంలో శిథిలావస్థలో ఉన్న ఆలయ గోడలు కొంత మేర పక్కకు జరగడం జరిగిందని తెలిపారు. ఆ ఆలయం ప్రభుత్వ భూమిలో ఉండగా, పురావస్తు శాఖ రికార్డులో లేనందున, వెంటనే ఎమ్మెల్యే, కలెక్టర్ పురావస్తు శాఖ అధికారులను పిలిపించి ఆలయాన్ని పురావస్తు శాఖ పరిధిలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. అదే ప్రదేశంలో అద్భుతంగా శివాలయాన్ని నిర్మించి పక్కనే, సరస్వతీ దేవి ఆలయాన్ని, ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను కూడా నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయిన కూడా అభివృద్ధి పనులను రాజకీయం చేస్తూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, కొంత మంది బిజెపి నాయకులు తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి దేవుళ్లను అడ్డుపెట్టుకొని తప్పుడు రాజకీయాలకు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ కార్యదర్శి చిప్ప నాగ, ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ములకల మణిశ్వర్, మెర్గు కిరణ్, నాడెం కన్నా, వేద ప్రకాష్, భూక్యా గణేష్, దేవోజు హేమంత్ పాల్గొన్నారు.

# కాకతీయులు నిర్మించిన శివాలయ కూల్చివేతపై వెంటనే విచారణ జరపాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** కాకతీయులు నిర్మించిన శివాలయ దేవాలయం కూల్చివేతపై వెంటనే విచారణ జరపాలని, కూల్చివేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12వ శతాబ్దంలో కాకతీయ చక్రవర్తి గణపతి దేవుని కాలంలో నిర్మించిన చారిత్రాత్మక శివాలయాన్ని వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేయడం దారుణం, అవమానకరమని, స్కూల్ నిర్మాణం పేరుతో పురావస్తు శాఖ పరిధిలోని కాకతీయుల నాటి వారసత్వ సంపదను ధ్వంసం చేయడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిల హస్తం ఉందని, వీరు దీనికి సంపూర్ణ బాధ్యత వహించాలన్నారు. సైనిక్ స్కూల్ ప్రతిపాదన వచ్చినప్పుడు కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, ఆర్కిటెక్ట్, దేవాదాయ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్, ఫారెస్ట్ శాఖలతో సమీక్ష జరిపాం. మట్టి కోట మధ్యలో ఉన్న శివాలయం వంద శాతం పురావస్తు శాఖ ఆస్తి అని, కాకతీయ కట్టడాలను టచ్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. స్కూల్ నిర్మాణం ముసుగులో అర్ధరాత్రి శివాలయాన్ని వెయ్యి ముక్కలు చేసి, రెండు గజాల లోతు తవ్వారని, చరిత్రకారుల ప్రకారం మట్టి కోట రక్షణలో ఉన్న ఈ శివాలయంలో లంకె బిందెలు, బంగారం నిలువలు ఉన్నాయని, గుప్తనిధుల కోసమే ఈ దురాశకు పాల్పడ్డారని విమర్శించారు. నర్సంపేటలో కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యే మాధవ రెడ్డి గారే కాంట్రాక్టర్, శ్రీమాత కన్స్టక్షన్ పేరుతో బినామీ టెండర్లు వేసి దోపిడీ చేస్తున్నారని, 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న మాధవ రెడ్డికి అశోక్ నగర్ శివాలయం గురించి తెలియదా అని ప్రశ్నించారు. శివాలయ విధ్వంసంపై ఇప్పటివరకు కాంట్రాక్టర్ మీద, అధికారుల మీద క్రిమినల్ కేసులు ఎందుకు నమోదు కాలేదని, ఎమ్మెల్యే అనుమతి లేకుండా నర్సంపేటలో పిటిషన్ కూడా తీసుకోవడం లేదన్నారు. శివాలయ విధ్వంసంపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని, దోచుకున్న సంపద మొత్తం రికవరీ చేసి, శివాలయాన్ని పునర్ నిర్మించాలని, బాధ్యులైన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై హైకోర్టును ఆశ్రయిస్తున్నాం. ఢిల్లీలోని పర్యాటకశాఖ కేంద్ర కార్యాలయం, తెలంగాణ సిఎస్, ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు, డిజిపికి, చీఫ్ సెక్రటరీకు, గవర్నర్‌కు బీఆర్ఎస్ పార్టీ తరపున అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేస్తున్నామన్నారు. కాకతీయులు పాకాల, లక్నవరం, రామప్ప చెరువులు కట్టి ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేశారని, వరంగల్ కోట నుండి అశోక్ నగర్ శివాలయం వరకు అండర్‌గ్రౌండ్ సొరంగ మార్గం ఉన్న చారిత్రక వాస్తవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చాలని చూస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గ కోఆర్డినేటర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, పట్టణ పార్టీ ప్రచార కార్యదర్శి, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జగ్గైరాలలో పశుల వైద్య శిబిరం

**ప్రజాపక్షం/రేగోడు:** మండల కేంద్రలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం జగ్గైరాల గ్రామంలో పశువులకు గర్భకోశ వ్యాధులపై శిబిరం ఏర్పాటు చేసినట్లు పశువుల వైద్యాధికారి వీరేశం తెలిపారు గర్భకోశ వ్యాధులు సీజనల్ టీకాలు తదితర వాధుల పై చికిత్సలు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరమ్మ మాజీ సర్పంచ్ నర్సింలు ఉపరి సర్పంచ్ రమేష్ బస్వరాజ్ నాయకులు వార్డ నెంబర్లు తదితరులు ఉన్నారు

## సంపూర్ణ ఆరోగ్యం రెడ్ క్రాస్ సొసైటీ లక్ష్యం



185 మందికి వైద్య పరీక్షలు, శిబిరానికి అపూర్వ స్పందన

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ప్రతి పల్లెలో ఉన్న నిరుపేదలందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా రెడ్ క్రాస్ సంస్థ పనిచేస్తుందని ఆశాఖ చైర్మన్ ఏలేటి రాజు శేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో శుక్రవారం రోజున సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ బృందంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సుమారు 185 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. కాగా ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామస్తులకు ఎంతగానో ఉపయోగపడతాయని, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి మంచి వైద్య సలహాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, లక్ష్మ ణ్, తిరుపతి గౌడ్, గ్రామస్తులు బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న



## ఎమ్మెల్యే దంపతులు

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** మండలంలో జరిగిన పలు వివాహ వేడుకలకు నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం మండల కేంద్రంలోని గుజ్జరి శ్రీనివాస్ కుమార్తె వివాహ వేడుకలు నిజాంపేట్ లోని ఎన్ కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం పాల్గొని అదేవిధంగా ఉత్తులూరు గ్రామానికి చెందిన పట్లోల్ల సాయిలు యాదవ్ కుమార్తె, పెద్ద శంకరంపేట పట్టణానికి చెందిన నర్సరెడ్డి, సాయిలు యాదవ్ కుమారుల వివాహ వేడుకలకు నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు పట్లోళ్ల అనుపమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సురేందర్ రెడ్డి, సంగమేశ్వర్, కనకరాజు, మాజీ సర్పంచ్ రాంచందర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:**ఈ నెల 10న సికింద్రాబాద్‌లోని పరేడ్ గౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన బిజెపి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి సిద్దిపేట జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు తొడుపునూరి వెంకటేశం పిలునిచ్చారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ సభ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సహాన్ని నింపుతుందని,ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బిజెపి ముందుకు సాగుతుందని పేర్కోన్నారు. సిద్దిపేట జిల్లా నలుమూలల నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** జయశంకర్ జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి అనుమానాస్పదం గా మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.వెంటనే విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతుని వివరాలు తెలుసుకోగా మృతుడు భూపాలపల్లి మండలం నాగారం గ్రామం పింగలి కరుణాకర్ రెడ్డిగా పోలీసులు గుర్తించారు.మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్త ఆసుపత్రికి తరలించారు.పోలీస్‌స్టేషన్ ఎదుటనే ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందడం జిల్లా కేంద్రంలో సంచలనంగా మారింది.పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని మృత్తి చెందడంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

## జనగణన సెల్ఫ్ ఎన్యూమరేషన్‌పై మెప్మా ఆర్‌పిలకు అవగాహన

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** జనగణన ప్రక్రియలో భాగంగా సెల్ఫ్ ఎన్యూమరేషన్‌ను వేగవంతం చేసేందుకు మెట్‌పల్లి పట్టణంలో మెప్మా రిసోర్స్ పర్సన్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియను ఎలా పూర్తి చేయాలో మెప్మా ఆర్పీలకు వివరించి, ప్రతి వార్డులో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి జనగణన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడానికి సహకరించాలని సూచించారు. ప్రజలు స్వయంగా తమ వివరాలను అధికారిక పోర్టల్ అయిన జనగణన సెల్ఫ్ ఎన్యూమరేషన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.అనంతరం ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి నమోదు చేసిన వివరాలను ధృవీకరిస్తారని వెల్లడించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్‌ను మెప్మా ఆర్పీలు సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీ.పి.ఓ రాజేంద్ర ప్రసాద్, టి.ఎం.సి సోమిడి శివ, మెప్మా సి.ఓలు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కో-ఆప్షనల్ సభ్యుడికి సన్మానం



**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్ :** వేములవాడ మున్సిపల్ కోఆప్షనల్ మెంబెర్ గా ఎన్నిక అయినటువంటి పీర్ మొహమ్మద్‌ని మొయిన్ మస్జిద్ కమిటీ ఘనంగా సన్మానించింది. పీర్ మొహమ్మద్ కోఆప్షనల్ మెంబెర్ గా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందని మస్జిద్ సదర్ బషీర్ భాయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు, నాయకులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తన మీద నమ్మకంతో కోఆప్షనల్ మెంబెర్ గా అవకాశం ఇచ్చిన ప్రభుత్వ విప్, శాసన సభ్యులు ఆది శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నామినేటెడ్ ద్వారా కమిటీలను వేయాలనే ఆలోచన విరమించుకోవాలి

**ప్రజాపక్షం/వరంగల్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నామినేటెడ్ ద్వారా కమిటీలను వేయాలనే ఆలోచనను విరమించుకుని తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎసిఎస్‌ల పాలకవర్గాలను రద్దు చే సిన ప్రభుత్వం నామినేటెడ్ కమిటీలు వేయడానికి రం గం సిద్ధం చేసినట్లు, అందుకోసం ఆర్డినెన్స్ తీసుకురావడానికి కసరత్తు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, సహకార సంఘాల పాలకవర్గాల గడువు ముగిసినప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేయడం దుర్మార్గమన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడడానికి వారి సంక్షేమం కోసం పనిచేయడానికి ఏర్పడిన సహకార సంఘాలకు ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు జరిపి సహకార వ్యవస్థను పటిష్టం చేసే బదులు అధికార పార్టీ తమ అనుయాయులకు పదవులు కట్టబెట్టే ఆలోచన చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఎన్నికల ముం దు చేసిన వాగ్దానాల ను అమలు జరపకుండ రైతుల సమస్యలను పరిష్కరించకపోవడం వల్ల వారు అనేక ఇ బ్బందులతో సతమతమవుతున్న ఈ పరిస్థితుల్లో ఎన్నిక లు జరిగితే రైతుల ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుందని భావి ంచే ఎన్నికలు జరపకుండ అనుయాయులకు పదవులు కట్టబెట్టేందుకు ప్రయత్నించడం ప్ర జాస్వామ్యాన్ని ఖూ నీచేయడమేనన్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణిని విడనాడి సహకార సంఘాల ఎన్నికల ని ర్వహణకు చర్య లు చేపట్టాలని లేనిచో రైతుల ప్రజాస్వామ్యవాదుల వి శ్వాసాన్ని కో ల్పోవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## నష్టపోయిన రైతులకు అండగా నిలవాలి

మానుక ప్రవీణ్ కుమార్



**ప్రజాపక్షం/ మెట్‌పల్లి :** మెట్‌పల్లి మార్కెట్ యార్డులో అకాల వర్షాలు, గాలి దుమారం కారణంగా నష్టపోయిన రైతులను కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా తడిసిపోయిన వరి ధాన్యం, దెబ్బతిన్న మొక్కజొన్న ప ంటలను పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకున్నా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత రైతులను అ న్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడంతో పాటు, మొక్కజొన్న పంటను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.జిల్లా మ ంత్రి, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి రైతుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. “రైతు లేనిదే రాజ్యం లేదు” అనే నినాదాన్ని ఆచరణలో పెట్టి రైతు కుటుంబాల్లో మళ్లీ ఆనందం నింపాలని ఆయన పేర్కొన్నా రు. తెలుగుదేశం పార్టీ నాయకులు మా రుతి, మహదేవ్, చందు, ఆసిఫ్, నజీమ్ పాల్గొన్నారు. అలా గే నష్టపోయిన రైతులు బద్దం లక్షపతి రెడ్డి, మిట్టపల్లి పద్మ, లోగిరి దేవ య్య, గుద్దేటి శివకుమార్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## మాతృమూర్తి పేరిట దాహాన్ని తీరుస్తున్న ప్రిన్సిపాల్



**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి పట్టణానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తన స్వర్గీయ మాతృమూర్తి తోట సుశీలమ్మ పేరిట చలివేంద్రం ఏర్పాటు చేసి చల్లటి మినరల్ వాటర్ అందిస్తూ స్థానిక ఆంగ్లోవేదిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ తోట శంకర్ ఆదర్శంగా నిలుస్తున్నారు. స్థానిక పురపాలక సంఘం ఎదురుగా నందీ చౌక్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగన బట్ల దినేష్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని క్షేత్రానికి వచ్చే భక్తులు, స్థానికుల దాహార్తిని తీరుస్తూ తన తల్లిగారైన దివంగత సుశీలమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు తోట శంకర్ మాట్లాడుతూ.. ఎన్నో జన్మల పుణ్యం చేసుకుంటే గాని తల్లి రుణం తీర్చుకోలేమని,ఇలా ప్రజల దాహార్తి తీర్చడం ద్వారా కొంతైనా తృప్తి కలుగుతుందని శంకర్ అన్నారు.గత మూడేళ్ళుగా ప్రతీరోజూ 30 నుండి 50 చల్లటి క్యాన్లు,సంత రోజైన శనివారం 70 నుండి 100 డబ్బాల స్వచ్ఛనీరు అందిస్తున్న తోట శంకర్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్ జక్కు రవీందర్,కాంగ్రేస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,కౌన్సిలర్లు చీపిరిశెట్టి రాజేష్,వొజ్జల లక్ష్మ ణ్, వాంకుడొత్ విజయ్ బాబు, అయ్యోరి వేణుగోపాల్,నాయకులు గాజు సాగర్, పురాణపు సాంబమూర్తి, నాగరాజు శరత్, స్తంభంకాడి నరేష్ పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు, రాష్ట్ర రవాణా & బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మరియు జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ దశలో పొన్నం ప్రభాకర్ చేసిన సేవలను నాయకులు గుర్తు చేశారు. ఉద్యమకారుల పట్ల ఆయనకు ఎప్పటికీ ప్రత్యేకమైన అనుబంధం ఉందని, తెలంగాణ ఉద్యమకారుల హక్కులు మరియు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.అనంతరం పెద్దపల్లిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా మహిళా అధ్యక్షురాలు దుబ్బెట్టి చంద్రకళ కుమార్తె వివాహ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మరింత చొరవ చూపాలని కోరారు. ఉద్యమకారుల కుటుంబాలకు ఆర్థిక భద్రత, వైద్య సదుపాయాలు, గౌరవ వేతనాలు, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే రానున్న జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవం నాటికి తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారునికి ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని, ఉద్యమకారుల త్యాగాలను భావితరాలకు చాటిచెప్పే కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరారు. తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికులందరూ లేబర్ కార్డు పొందాలి: జిల్లా లేబర్ ఆఫీసర్

**ప్రజాపక్షం /పెగడపల్లి :** కూలీలు, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న లేబర్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తీసుకోవాలని జగిత్యాల జిల్లా లేబర్ అధికారి కదం అనిల్ సూచించారు. శుక్రవారం పెగడపల్లి మండల కేంద్రంలోని వద్ద ఉపాధి హామీ కూలీలతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కేవలం రూ. 110 ఫీజుతో మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, కార్డు ఉన్న కార్మికుడు సహజ మరణం పొందితే రూ. 2 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షల బీమా అందుతుందని తెలిపారు. అలాగే ఏడాది సీనియారిటీ ఉన్న వారికి కుమార్తె పెళ్లికి రూ. 30 వేలు, ప్రసవ కానుకగా రూ. 30 వేల ఆర్థిక సాయం అందుతుందని వివరించారు. అనంతరం ఎంప్లాయిమెంట్ అధికారి సదానందం మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువత విధిగా ఎంప్లాయిమెంట్ కార్డుకు అప్లై చేసుకోవాలని, దీని వల్ల భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు సులభమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓరగల అరుణ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాట్ల విజయభాస్కర్, కాంగ్రెస్ నాయకులు ఐలేని వంశీధర్ రావు,కార్యదర్శి ప్రవీణ్, కారోబార్ స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మన రవి, ఉపాధిహామీ కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల ప్రభావంతో పారిశుద్ధ్య పనులకు అంతరాయం



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** నిన్న కురిసిన గాలి,వర్షాల ప్రభావంతో పట్టణంలోని మురికి కాలువలు నిండిపోవడంతో పారిశుధ్య పనులకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన రహదారులు, మురికి కాలువలను ఆయన పరిశీలించారు.మురికి నీరు సాఫీగా వెళ్లకుండా కాలువలపై గద్దెలు కట్టడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతోందని గుర్తించిన కమిషనర్, అలాంటి గద్దెలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ఎవరైనా కాలువలపై గద్దెలు నిర్మిస్తే మున్సిపల్ సిబ్బంది వాటిని తొలగించి నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే జాతీయ రహదారి డివైడర్లపై పెరిగిన పిచ్చి గడ్డి తొలగింపు పనులను కూడా పరిశీలించిన ఆయన, డివైడర్లలోని చెట్లను అందంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన మున్సిపల్ చైర్మన్

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని 14వ వార్డులో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి హాజరై కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు సొంతింటి కల నెరవేరుతోందని పేర్కొన్నారు. 14వ వార్డుకు చెందిన సంబారి భూలక్ష్మి, చంద్రశేఖర్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో వారి స్వగృహ కల సాకారమైందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ద్వారా మరెందరో నిరుపేద కుటుంబాలకు గృహ వసతి కల్పించి వారి జీవితాల్లో స్థిరత్వం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులకు కుటుంబ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు గుడికందుల అజయ్, నరేష్, కాజా అజిముద్దీన్, అరిగెల రాకేష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, మార్గం హనుమాన్లు, పిప్పర రాజేష్, లలిత,తదితరులు పాల్గొన్నారు.